పదేండ్లలో దేశానికి బీజేపీ చేసింది శూన్యం

- పేదల పక్షాలన పోరాడేది ఎర్ర జెండానే
- రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి , వేదికపై మాజీ మంత్రి జానారెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకుడు పల్లా వెంకట్‌రెడ్డి

హుజూర్‌నగర్, మే 3 : పేదల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే అని, ఆ సిద్ధాంతాలు తనకు వ్యక్తిగతంగా నచ్చుతాయని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సీపీఐ పార్టీ జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. దేశంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ మత విద్వేషాలు సృష్టించడం తప్ప దేశం కోసం చేసింది ఏమి లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, కంబాల శ్రీను పాల్గొన్నారు.

చింతలపాలెం : పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశాల్లో భాగంగా మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నరాల కొండారెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. లిఫ్ట్‌లను సకాలంలో నడిపే బాధ్యత తనదేనని తెలిపారు. కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికలు జరుగాలి

- జనరల్ అబ్జర్వర్ మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ

నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ , కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట, మే 3 : జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు పారదర్శకంగా జరుగాలని అందుకు అంతా సమిష్టి కృషి చేయాలని నల్లగొండ పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్ మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి నిర్వహణ ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా 7337046757 తన నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 10,00,012 మంది ఓటర్లు 728 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 1,201 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో 875 పోలింగ్ కేంద్రాలు, భువనగిరి పార్లమెంట్ పరిధిలో 326 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.278.84 లక్షల నగదు, రూ. 121.43 లక్షల విలువ చేసే బంగారం, ఇతర వస్తువులు సీజ్ చేయడం జరిగిందన్నారు. 35,373 లీటర్ల అక్రమ మద్యం నిల్వలను గుర్తించి సీజ్ చేసినట్లు వాటి విలువ రూ.141.16 లక్షలు ఉంటుందని తెలిపారు. సీ విజిల్ ద్వారా 54 ఫిర్యాదులు రాగా 48 పరిష్కరించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, బీఎస్ లత, ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, నోడల్ అధికారులు సతీశ్‌కుమార్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, అప్పారావు, మధుసూదన్‌రాజు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి మెరుగైన శిక్షణ ఇవ్వాలి

లోక్‌సభ ఎన్నికలు సజావుగా, సమర్థవంతంగా జరుగాలంటే ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి మెరుగైన శిక్షణ అందించాలని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ అన్నారు. కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూం, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను, డీఆర్‌పీ సెంటర్, పోస్టల్ ఓటింగ్ సెంటర్‌ను పరిశీలించి మాట్లాడారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వర థియేటర్ వద్ద హోమ్ ఓటింగ్‌ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, ఆర్‌డీఓ వేణుమాదవ్, తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్ పోస్ట్‌లో నిఘా పెంచాలి

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రానున్న పది రోజులు ఎలాంటి అక్రమాలు జరుగకుండా సరిహద్దులోని చెక్‌పోస్ట్‌ల్లో నిఘా కట్టుదిట్టం చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రశీదు అందించాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈఓ అప్పారావు, ఎక్సైజ్ పర్యవేక్షకులు లక్ష్మానాయక్, డీఎఫ్ఓ సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

మునగాల పోలీసుల మానవత్వం

మానసిక రోగిని శుభ్రపరిచి నూతన దుస్తులతో అలంకరించిన పోలీసులు

మునగాల, మే 3 : మాసిన బట్టలతో, పెరిగిన జుట్టు, గడ్డంతో ఆకలితో అల మటిస్తున్న మానసిక రోగిని మునగాల పోలీసులు చేరదీసి మానవత్వం చాటారు. కొన్ని రోజులుగా మండల కేంద్రంలో రోడ్లపై తిరుగుతుండగా అతడిని చూసిన సీఐ రామకృష్ణారెడ్డి చలించి అతడిని నీట్‌గా రెడీ చేసి, కొత్త దుస్తులు ధరింపజేసి చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథ ఆశ్రమానికి అప్పగించారు. గతంలో ఎవరితోనూ మాట్లాడని వ్యక్తి తన పేరు సతీశ్ అని తనది గుల్బర్గా అని తెలిపాడు.

వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ జానకిరాములు

వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

మఠంపల్లి, మే 3 : జిల్లా యువజన సర్వీసుల క్రీడల శాఖ ఆధ్వర్యంలో మఠంపల్లి వాలీబాల్ క్రీడాకారుల సహకారంతో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేసిన వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ఎంపీడీఓ మామిడి జానకిరాములు శుక్రవారం ప్రారంభించారు. విద్యార్థులు, యువత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ పాఠశాలల క్రీడల కార్యదర్శి మన్నెం సీతారాంరెడ్డి, పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, పీఈటీలు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వీరాస్వామి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవకుడిగా పనిచేస్తా అవకాశం ఇవ్వండి

- బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్

మద్దిరాల : మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్, పక్కన జడ్పీ వైస్‌పర్సన్ గుజ్జ దీపిక, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, బూడిద భిక్షమయ్యగౌడ్

మద్దిరాల, మే 3 : పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తా, అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నేతృత్వంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఎంపీలే మాట్లాడడం జరుగుతుందన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో రాజీలేని పోరాటం చేసి నిధులు తీసుకువస్తామని చెప్పారు. భువనగిరి ఉద్యమాల ఖిలా కాబట్టి ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌ను ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సమావేశంలో జడ్పీ చైర్మన్లు గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్లు కపోతంరెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, వడ్డాణం మధుసూదన్, రావుల వెంకన్న, శిరంశెట్టి వెంకన్న, మారెల్లి యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

నాలుగు నెలల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

నూతనకల్ : అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై నాలుగు నెలల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, యాద్రాది భువనగిరి జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామని ప్రజలు బాధపడుతున్నట్లు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

క్యామ మల్లేశ్ గెలుపునకు కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌యాదవ్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. పదేండ్లలో కొందరు బీఆర్ఎస్ నాయకులు పదవులు అనుభవించి నేడు కాంగ్రెస్‌లోకి వెళ్లడం సిగ్గు చేటని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో బలమైన బీఆర్ఎస్ వర్గం ఉన్నదని ఎవరూ అధైర్య పడవద్దన్నారు. నియోజక వర్గంలో పార్టీ జెండాను, నాయకులను, కార్యకర్తలను కాపాడే బాధ్యత తనదేనని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, మూడి లింగారెడ్డి, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, పులుసు వెంకన్న, మొగుళ్ల వెంకన్న, వీరమల్ల యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, వెంకన్న, లింగమల్లయ్య, బుచ్చయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు

- ఎస్పీ రాహుల్ హెగ్డే

సమావేశంలో పరిశీలకులకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట సిటీ, మే 3 : లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. పోలీస్ బందోబస్తు, యాక్షన్ ప్లాన్‌పై శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నల్లగొండ పార్లమెంట్ జనరల్ అబ్జర్వర్స్, సూర్యాపేట జిల్లా పోలీస్ పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే సమావేశం నిర్వహించగా పోలీసు పరిశీలకులు అమోగ్ జీవన్ గోవాకర్, జనరల్ పరిశీలకులు మనోజ్‌కుమార్ మానిక్‌రావు సూర్యవంశీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఈవీఎం స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం పోలీ స్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఈవీ ఎం స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రతను పరిశీలించిన ట్లు వెల్లడించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో, అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దులో పటిష్ట నిఘా ఉంచినట్లు, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేశ్‌మీనా, స్పెషల్ బ్రాం చ్ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలని ఉపాధి హామీ కూలీల ధర్నా

చివ్వెంల, మే 3 : మండలంలోని బండమీది చందుపట్ల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవిని ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ కూలీలు శుక్రవారం ఆయన ముందు ధర్నా నిర్వహించారు. కొన్ని రోజులుగా 300 మంది కూలీలకు పని కల్పించకుండా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు అనుకూలంగా ఉన్న 50 మందికి నిత్యం హాజరు వేస్తున్నట్లు ఆరోపించారు. విషయం తెలిసిన ఏపీఓ నాగయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి చలమయ్య కూలీలకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. పనుల కల్పనలో పక్షపాతం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

గరిడేపల్లి, మే 3 : లోక్‌సభ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో సామాన్యులపై అధిక భారం పడుతుందన్నారు. కార్మికులు, రైతుల పట్ల అనుసరిస్తున్న విధానాలు, కార్మిక చట్టాలను కాలరాయడం దారుణమన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

ఆత్మకూర్.ఎస్, మే 3 : మండల పరిధిలోని గట్టికల్ గ్రామానికి చెందిన సంద్యాల సర్వయ్య (83) వడదెబ్బతో మృతి చెందాడు. వారం రోజుల క్రితం ఎండల తీవ్రతకు తట్టుకోలేక అస్వస్థతకు గురైన ఆయన గురువారం రాత్రి మృతి కన్నుమూశాడు.

వర్ధమానుకోటలో వ్యవసాయ మోటార్లు దగ్ధం

నాగారం, మే 3 : వ్యవసాయ బావి మోటార్లు దగ్ధమైన ఘటన మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నాగయ్య వ్యవసాయ పొలం వద్ద ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో మోటారు, పైపులు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు.

రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు కృషి

- కోదాడ సహకార సంఘం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

కోదాడ టౌన్, మే 3 : రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు కృషి చేస్తున్నట్లు కోదాడ సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని సహకార సంఘం కార్యాలయంలో పంటరుణం తీసుకున్న కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన వట్టికూటి శ్రీను ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి జారిపడి మరణించాడు. కాగా అతను సంఘంలో రుణం తీసుకున్న సమయంలో జనతా ఇన్సురెన్స్ కల్పించడంతో ఇన్సురెన్స్ సంస్థ నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును అతడి భార్య ఉపేంద్రకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుడిగం నరేశ్, డైరెక్టర్లు ప్రభాకర్‌రావు, జాటిశెట్టి చంద్రమౌళి, సీఈఓ మందా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్

ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేసిన ఘనత జగదీశ్‌రెడ్డిదే

- ఆర్డీఆర్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించడమే
- మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేట టౌన్, మే 3 : కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేసి ఢిల్లీ మెడలు వంచి ఉద్యమ నాయకుడిగా, కేసీఆర్ కుడి భుజంగా ఉన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రూ.3 వేల కోట్లతో ఉమ్మడి నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని అంగీకరించలేక అవినీతి అనడం, అభివృద్ధి జరుగలేదనడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గులాబీ దళపతి కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై చేస్తున్న విమర్శలు హాస్యాస్పదం, అర్థరహితమన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అభివృద్ధి జరుగలేదని మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నట్లు దుయ్యబట్టారు. సూర్యాపేటను జిల్లా కేంద్రంగా మార్చడమే కాకుండా మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రహదారులు ఏర్పాటు చేయడంతో పాటు రెండు చెరువులను సుందరంగా చేసి బోటింగ్ ఏర్పాటు చేసిన ఘనత జగదీశ్‌రెడ్డిదేనని కొనియాడారు. తుంగతుర్తి, సూర్యాపేట రైతులకు మొదటగా కాళేశ్వరం నీళ్లు అందిస్తే ఇవాళ చక్కగా పంటలు పండించుకుని రైతులు బాగుపడ్డ విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నాడు హైదరాబాద్ మురికినీరును సూర్యాపేట ప్రజలకు అందిస్తే బీఆర్ఎస్ పాలనలో బ్రాహ్మండంగా పైప్‌లైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లు అందించినట్లు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిని అంగీకరించలేక అవినీతి అనడం, అభివృద్ధి జరుగలేదనడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు గులాబీ దళపతి కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిపై చేస్తున్న విమర్శలు హాస్యాస్పదం, అర్థరహితమన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అభివృద్ధి జరుగలేదని మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నట్లు దుయ్యబట్టారు. సూర్యాపేటను జిల్లా కేంద్రంగా మార్చడమే కాకుండా మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రహదారులు ఏర్పాటు చేయడంతో పాటు రెండు చెరువులను సుందరంగా చేసి బోటింగ్ ఏర్పాటు చేసిన ఘనత జగదీశ్‌రెడ్డిదేనని కొనియాడారు. తుంగతుర్తి, సూర్యాపేట రైతులకు మొదటగా కాళేశ్వరం నీళ్లు అందిస్తే ఇవాళ చక్కగా పంటలు పండించుకుని రైతులు బాగుపడ్డ విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నాడు హైదరాబాద్ మురికినీరును సూర్యాపేట ప్రజలకు అందిస్తే బీఆర్ఎస్ పాలనలో బ్రాహ్మండంగా పైప్‌లైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లు అందించినట్లు మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ తెలిపారు. నాగార్జునసాగర్‌కు ఎడమ కాల్వకు నీరివ్వడమే కాకుండా మూసి గేట్లకు మరమ్మతులు చేయించినట్లు వివరించారు. పదేండ్లలో జగదీశ్‌రెడ్డి తెచ్చిన నిధుల్లో పావలా వంతు కూడా జానారెడ్డి తేలేదని విమర్శించారు. 2014కు ముందు జరిగిన కథ మళ్లీ మొదలైందని ప్రజలు భయపడుతున్నారని, అలాంటివి ఆపాలని హితవు పలికారు. 420 హామీల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. నాగార్జునసాగర్ నుంచి 3 టీఎంసీల నీటిని టెయిల్‌పాండ్‌కు తెప్పిస్తే నల్లగొండకు మంచినీటి ఇబ్బంది ఉండదని సూచించారు. అనవసర విమర్శలు చేస్తూ మాటలు అంటే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులుగౌడ్, నాయకుడు బొమ్మగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కేంద్రం

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను

నేరేడుచర్ల, మే 3 : ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను అన్నారు. శుక్రవారం ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో ఆ సంఘం పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలను తొలగించిందని దుయ్యబట్టారు. అలాంటి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శిలోజు సురేంద్రాచారి, చిలకరాజు జయంత్, మచ్చ వరుణ్, రాకేశ్, యూనస్, పుల్లయ్య, సైదాచారి, లక్ష్మయ్య, నవీన్ పాల్గొన్నారు.

టెక్నోఫెస్ట్‌లు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకాలి

- ప్రొఫెసర్ సురేశ్‌కుమార్

కోదాడ టౌన్, మే 3 : టెక్నోఫెస్ట్‌లు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకాలని జేఎన్‌టీయూ జగిత్యాల ప్రొఫెసర్ సురేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన టెక్నోఫెస్ట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరిశోధనా రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ.. కృత్రిమ మేధ, బిగ్ డేటా అటోమేషన్ వంటి అంశాలు నేటి సాంకేతిక తను ప్రభావితం చేస్తున్నాయని కావునా విద్యార్థు లు వాటిపై నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. ఫెస్ట్‌కు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విద్యార్థినులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల అకాడమిక్ అడ్వ యిజర్లు పోతుగంటి నాగేశ్వర్‌రావు, నాగార్జునరావు, ఏఓ కృష్ణారావు, టెక్నికల్ ఫెస్ట్ కన్వీనర్లు ఎజాజ్, నరేశ్‌రెడ్డి, కళాశాల హెచ్ఓడీలు రమేశ్, ప్రవంతి పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి

- డాక్టర్ అందె సత్యం

బాల విజ్ఞాన మేళ ప్రారంభోత్సవంలో విద్యార్థులు

కోదాడ రూరల్, మే 3 : విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విధానంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని విశ్రాంత అధ్యాపకుడు, జెవివి పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అందె సత్యం అన్నారు. శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాలలో సూర్యాపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల విజ్ఞాన మేళ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్యాంప్ కిట్లు అందించారు. జిల్లా అధ్యక్షుడు జి.రమేశ్‌బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీరామ్ ఆంజనేయులు, ఎస్‌కె జాఫర్, డిఎన్ స్వామి, కలకొండ సైదులు, రామపర్తి పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం

బొడ్రాయిబజార్ : పట్టణంలోని బొడ్రాయిబజార్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, మే 3 : మ